ఆర్జన్ సింగ్ అలియాస్ పూరన్

వర్సెస్

కర్తార్ సింగ్ మరియు ఇతరులు.

1951

మార్చి,2

[న్యాయమూర్తులు: సైయిద్ ఫజల్ అలీ, ముఖర్జీయ మరియు అయ్యర్ చంద్రశేఖర అయ్యర్]

సివిల్ ప్రొసీజర్ కోడ్ , 1908, O. XLI, r. 27 - అదనపు సాక్ష్యం – కూడని అనుమతి - అటువంటి సాక్ష్యం ఆధారంగా ఇచ్చిన నిర్దేశనం – నిశ్చయాత్మకమైనదేనా – జోక్యం – పంజాబ్ కస్టమ్ చట్టం (II ఆఫ్ 1920), s. 7– పూర్వీకము కాని ఆస్తి యొక్క పరాయీకరణను వ్యతిరేకిస్తూ వేసిన దావా- నిర్వహణార్హత.

ముఖ్య గమనిక:

అప్పీలులో అదనపు సాక్ష్యాలను స్వీకరించడానికి మరియు అంగీకరించడానికి గల విచక్షణ అనేది , సివిల్ ప్రొసీజర్ కోడ్ లో ని ఆర్డర్ O. XLI లోని రూల్ 27 లో పేర్కొన్న పారామితులచే పరిమితం చేయబడిన విధంగా న్యా యపరమైనదే, కానీ ఏకపక్షమైనది కాకూడదు మరియు అటువంటి సాక్ష్యాన్ని స్వీకరించడాన్ని ప్రభావితం చేసే సూత్రాలకు విరుద్ధంగా ఏదైనా సాక్ష్యం అంగీకరించబడితే, అది విచక్షణాధికారం యొక్క సక్రమ వినియోగం అవ్వదు మరియు ఆ విధంగా రికార్డు లో నికి తేబడిన సాక్ష్యాన్ని, అది లేనట్లుగానే భావించి, విస్మరించవలసి ఉంటుంది.

సాక్ష్యాన్ని అది ఉన్న విధంగా పరిశీలించినప్పుడు , దానిలో ఏదయినా వెలితి లేక లోపం కనిపించడం అనేది, అదనపు సాక్ష్యాన్ని స్వీకరించడానికి చట్టబద్ధమైన సందర్భం అవుతుంది , కానీ కోర్టు వెలుపల తాజా సాక్ష్యం కనుగొనబడి , దానిని (కేసులో) ప్రవేశ పెట్టడానికి దరఖాస్తు చేయబడినప్పుడు కాదు. పరిగణన కోసం కోరబడుతున్న అదనపు సాక్ష్యాలను పరిగణించకుండా , తన ముందు ఉన్న సాక్ష్యాల ఆధారంగానే అప్పిలేట్ కోర్టు తీర్పు వెలువరించగలుగుతున్నదా అనేది (ఈ సంధర్భంగా) నిజమైన పరీక్ష అవుతుంది.

**కేసోవోజి ఇస్సూర్ వర్సెస్ జి. ఐ. పి. రైల్వే (34.ఐ.ఏ.115) మరియు పర్సోతిమ్ వర్సెస్ లాల్ మోహన్ (58 ఐ. ఏ.254) కేసులను గమనికలోనికి తీసుకొనుటమైనది.**

వాస్తవాల గురించిన నిర్ధారణ ఎంత తప్పుగా వున్నప్పటికి (దానిని) , రెండవ అప్పీల్‌లో సవాలు చేయలేము, కానీ ఆ నిర్ధారణ స్వభావ సిద్దంగా స్పష్టంగా కనిపించే అంతర్గత లోపాలు గల అదనపు సాక్ష్యాల ఆధారంగా చేసినదైతే , దానిని నిశ్చయాత్మకమైన నిర్ధారణగా అప్పీలులో అంగీకరించలేము. 1929 పంజాబ్ చట్టం-II లోని 7వ సెక్షన్ ప్రకారం పూర్వీకము కానీ , స్థిరాస్తి యొక్క పరాయీకరణను , ఆ పరాయీకరణ , సాంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉన్న దనే కారణంతో ఎవ రూ సవాలు చేయడానికి వీలులేదు.

**తీర్పు:**

**సివిల్ అప్పీల్ న్యాయ నిర్ణయ అధికార పరిధి:** క్రమబద్ధమైన రెండవ అప్పీలు నెం887/1942లో తేదీ 28 ఫిబ్రవరి , 1946న లాహోర్‌లోన ఉన్న హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా (దాఖలైన) అప్పీలు (సివిల్ అప్పీల్ నం. 31/ 1950).

**అప్పీలుదారు తరపున:** రామ్ లాల్ ఆనంద్ (వారితో పాటు హర్బన్స్ లాల్ మిట్టల్,).

**ప్రతివాదుల తరపున:** బక్షి టేక్ చంద్ (వారితో పి ఎస్ సఫీర్) .

**1951 మార్చి 2న న్యాయమూర్తి చంద్రశేఖర అయ్యర్ గారిచే తీర్పు వెలువరించబడినది.**

14 సంవత్సరాల క్రితం రెండవ ప్రతివాది అయిన కర్తార్ సింగ్‌నకు అనుకూలంగా , మొదటి ప్రతివాది అయిన ఇందర్ సింగ్ వ్రాసిన వీలునామా , మొదటి ప్రతివాది మరణానంతరం అతని ఉత్తర హక్కునకు వారసుడైన తనకు సంబంధించినంత వరకు , శూన్యమైనదనియు మరియు చెల్లుబాటు కాదనియు ప్రకటించాలని కోరుతూ, ఇందర్ సింగ్, కర్తార్ సింగ్ మరియు మరో ఐదుగురికి వ్యతిరేకంగా , వాది అయిన అర్జున్ సింగ్ అలియాస్ పూ రన్, జల్ల ందర్ సబ్ ఆర్డినేట్ కోర్టు నందు దావా వేసినారు. కద్దువాల్ గ్రామంలో ఉన్న 395 కెనాల్స్ భూమిలో సగం వాటా , పత్తర్ కలాన్ గ్రామంలో ఉన్న 837 కెనాల్స్ మరియు 11 మర్ల భూమిలో సగం వాటా మరియు అదే గ్రామంలో నాలుగు గృహాలు వాద పత్రంలో చెప్పబడి ఉన్నాయి. వాద పత్రమునకు జోడించి ఉన్న వంశ వృక్షం చూపుతున్న కక్షిదారుల

యొక్క బంధుత్వాల ప్రకారం, సెహ్జొ సింగ్‌ని తన 4వ పూర్వీకుడిగా వాది పేర్కొన్నారు. జోధా సింగ్ మరియు జై సింగ్ లు సెహ్జొ సింగ్ యొక్క కుమారులుగా చెప్పబడియు న్నారు. మొదటి ప్రతివాది అయిన ఇందర్ సింగ్ , జోధా సింగ్ యొక్క మనవడు. కక్షిదారులందరూ పూర్వీకుల ఆస్తి మరియు వారసత్వం యొక్క పరాయీకరణ విషయాలలో సంప్రదాయానుసార చట్టం ద్వారా పాలించబడే జాట్ వ్యవసాయదారులు అనియు , మరియు ఐదు శాఖల వరకు పార్శ్విక దాయాదులు ఉన్నప్పు డు, పుత్ర సంతానము లేని భూ యజమాని , తన యొక్క పూర్వీకపు ఆస్తి గురించి వీలునామా వ్రాయడానికి సమర్థుడు కాదనియు మరియు వాద పత్రంలో పేర్కొనబడిన మొత్తం ఆస్తి పూర్వీకము అయినందున , రెండవ ప్రతివాదిని తనకు దత్త పుత్రుడిగా పేర్కొంటూ అతనికి అనుకూలంగా మొదటి ప్రతివాది వ్రాసిన వీలునామా చెల్లనిది మరియు నిష్ఫలమైనది అనియు ఆరోపించబడింది. వాది , తేదీ 22.07.1999న జన్మించినందున మరియు అతడు వీలునామా వ్రాసే సమయానికి మైనర్ అయినందున , దావా సమయ పరిధిలోనే ఉన్నది. రెండవ ప్రతివాది అయిన కర్తార్ సింగ్ దత్తతను గురించి యు మరియు వాదికి సంబంధించినంత (ఆస్తి) వరకు పూర్వీకము కాదనియు ప్రతిపాదిస్తూ కేసును ప్రధానంగా వ్యతిరేకించారు. 3 నుండి 7 వరకు ఉన్న ప్రతివాదులు ఎక్స్ పార్టీగానే మిగిలిపోయారు.

విచారణ సమయం లో క ద్దువాల్‌లోని భూమి పూర్వీకముగా రుజువు కాబడలేదని ఒప్పుదల అయినది. వంశ పూర్వీకుడైన సెహ్జొ సింగ్‌నకు జోధా సింగ్ మరియు జై సింగ్ అనే పేర్లు గల ఇద్దరు కుమారులే కాక , పోహ్లో అనే మూడవ కుమారుడు కూడా ఉన్నాడనియు మరియు ఈ మూడవ కుమారునికి ఆస్తిలో గల వాటా గురించి ఏమి తెలియనపుడు , కేవలం ఈ ఇద్దరు కుమారులు పత్తర్ కలాన్ లోని ఆస్తిని సమాన భాగాలుగా అనుభవించి ఉండడం వల్ల మాత్రమే అది పూర్వీకము అనియు మరియు వంశ పూర్వీకుల నుంచి సంక్రమించినది అనే పురోభావనకు దారి తీయదు అనే కారణంతో, పత్తర్ ఘూట్ లోని ఆస్తిని పూర్వీకము కాదని సబార్డినేట్ న్యాయమూర్తి నిర్ధారించడం జరిగినది. దత్తత మరియు సమయ పరిమితి(limitation) సమస్యలపై వాదికి అనుకూలంగా ఫలితాలను నమోదు చేసినారు , కానీ అతడు పుట్టడానికి చాలా కాలం ముందే వాద పరిమితి కాలం ముగిసిపోయినందున , దత్తత యొక్క చెల్లుబాటుపై పోటీ చేయడానికి వాదికి ఎటువంటి హక్కు లేదని కూడా ఈ న్యాయమూర్తి పేర్కొన్నారు. ఫలితంగా, దావా కొట్టివేయబడింది.

వాది జిల్లా కోర్టులో అప్పీల్‌ను దాఖలు చేసుకున్నారు. అతడు అదనపు సాక్ష్యాన్ని ప్రవేశ పెట్టడానికి అనుమతి కోరుతూ సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని ఆర్డర్ XLI, రూల్'27 మరియు సెక్షన్ 151 కింద దరఖాస్తును దాఖలు చేసుకున్నారు. అతడు కేసు విచారణ కాలంలో దానిని (ఆ సాక్ష్యాన్ని) గురించిన అవగాహన తనకు లేదని చెప్తుతూ , కోర్టు రికార్డులోనికి పరిశీలన కోసం తీసుకోమని కోరిన పత్రం ఏమిటంటే, మూడవ కుమారుడైన పోహ్లో , పూర్వీకపు ఆస్తిలో తన యొక్క భాగాన్ని తన సోదరులకు అనుకూలంగా వదులుకున్నట్లుగా ఒక గమనిక కలిగిన , మౌజా ప త్తర్ కలాంనకు సంబంధించిన కామీ బేషి వాజ్మూలము. ఈ వాజ్మూలము యొక్క నకలును అప్పీలు జ్ఞాపన (మెమోరాండం) పత్రంతోపాటు దాఖలు చేసినారు. సహజంగానే పోటీలో ఉన్న ప్రతివాదుల తరపున ఈ దరఖాస్తును వ్యతిరేకించినారు మరియు వారు అప్పీలుదారుడికి , క్రింది కోర్టు ముందు ఈ ఆస్తి పూర్వీకమని ఋజువు చేసే సాక్ష్యాలను ప్రవేశ పెట్టడానికి, కావల్సినంత అవకాశం ఉందనియు మరియు ము ఖతః కోర్టులో ప్రవేశ పెట్టదలచిన పత్రం నకిలీదని తెలుస్తున్నదని వారు వాదించినారు. జిల్లా న్యాయమూర్తి ఈ దరఖాస్తును అప్పీల్‌తో పాటు వినడానికి వాయిదా(పోస్ట్ చేసినారు) లో ఉంచినారు. కానీ , తేదీ 17.03.1942న అంటే , అప్పీలును వినడానికి ముందే , జిల్లా న్యాయమూర్తి ఈ దరఖాస్తును ఆమోదించినారు. పోహ్లో పూర్వీకములోని తన భాగాన్ని వదులుకున్నాడని చెబుతున్నట్లుగా 1849-50వ సంవత్సరములో తయారు చేసిన నక్షా కమీ బషీ లో మరియు 1852వ సంవత్సరములో తయారుచేసిన ముంతఖిబ్ అసామి-వార్ లోనూ కనుగొనబడిన రెండు నమోదులను గమనికలోకి తీసుకుంటూ , అతడు ఈ విధముగా అభిప్రాయం వెలిబుచ్చారు:

“ఈ రెండు నమోదులు , నిజమైనవని తేలితే , వీనిని కలిపి తీసుకున్నపుడు , అవి కోర్టు న్యాయమైన నిర్ణయానికి రావడానికి దోహదపడుతాయి, అందువల్లన సరియైన న్యాయ ప్రక్రియ కోసం అదనపు సాక్ష్యాలను అనుమతించాల్సిన అవసరం ఉన్నది. నేను సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని ఆర్డర్ XLI, రూల్ 27 (1) (b) క్రింద (ఈ) చర్య తీసుకున్నాను. ఎందువలన మూడవ సోదరుడు ఉండగానే, పత్తర్ కలాన్ లోని భూమికి సెహ్జా సింగ్ యొక్క ఇద్దరు కుమారులు మాత్రమే యజమానులై ఉండినారు , అని క్రింది కోర్టు తీర్పు లో ఎత్తి చూపబడిన లోపాన్ని పూరించడానికి అవసరమైన విషయాన్ని , ఈ అదనపు సాక్ష్యాము అందిస్తుంది.” అతడు (జిల్లా న్యాయమూర్తి) కక్షిదారులను ఈ రెండు పత్రాలకు సంబంధించిన సాక్ష్యాలను పిలుచుటకు అనుమతించినారు. అప్పీలుదారు తర పు ఇద్దరు సాక్ష్యులను విచారించినారు. జల్లందర్ నగరంలోని డి సి ( DC) కార్యాలయంలో గుమాస్తాగా ఉన్న ముస్షీ పిర్తి నాథ్ 1849-50

సంవత్సరములో జరిగిన (భూమి హక్కుల) నిర్ధారణ సమయంలో పత్తర్ కలాన్ గ్రామానికి సంబంధించి తయారు చేసిన హక్కుల రికార్డును తీసుకువచ్చినారు. జల్లందర్ తహశీల్ కార్యాలయంలో, కనుంగో గా ఉన్న మున్షీ నియాజ్ అహ్మద్ , ఆ కార్యాలయంలో భద్రపరచబడిన హక్కుల రికార్డు యొక్క ముంతఖిబ్ ఆసామి–వార్‌ను తీసుకువచ్చినారు. రిజిస్టర్లలో లభించిన సంబంధిత నమోదుల గురించి , వారిద్దరూ ఆధారాలు ఇచ్చినారు.

ఈ అదనపు సాక్ష్యం మీద ఆధారపడి , జిల్లా జడ్జి , సబార్డినేట్ జడ్జి ఇచ్చిన తీర్పు ను ప్రతివర్తనం చేస్తూ, వా ది యొక్క దావాను డిక్రీ చేసినారు. అప్పీలుదారుడు ఆధారం ఉంచిన నమోదులు నిజమైనవనియు మరియు నకిలీవి కావనియు , పోహ్లో తన వాటాను వదులుకున్నందున , మౌజ పత్తర్ కలాన్‌లోని భూమి , వాది పూర్వీకులదేనని యు ఆయన అభిప్రాయపడినారు. భారతీయ కాల పరిమితి (limitation) చట్టంలోని ఆర్టికల్ 120 ప్రకారం దావా సమయపరిమితిలోనే ఉన్నందున , దానిని ఆటంకపరచలేమనియు, రెండవ ప్రతివాది ప్రతిపాదిస్తున్న దత్తత నిజమైనది కాదనియు కూడా ఆయన అభిప్రాయపడినారు. జిల్లా న్యాయమూర్తి అభిప్రాయం ప్రకారం , యజమాని తన ఆస్తి పూర్వీకమైన దైనా లేక స్వీయ–ఆర్జితమైన దైనా, దానిలోని ఏ భాగాన్ని గురించి కూడా వీలునామా వ్రాయడానికి జిల్లా సాంప్రదాయాలు అనుమతించనందున , వాది ఆ వీలునామాను సవాలు చేయడానికి హక్కు కలిగి ఉన్నారు. ఈ నిర్దేశాల పై ఆధారపడి అతడు (జిల్లా న్యాయమూర్తి) , వాది యొక్క మొత్తము దావాను అంటే, పూర్వీక ము కాదని అంగీకరించబడిన కద్దువాల్ గ్రామంలోని ఆస్తి మరియు హక్కుల రికార్డు ప్రకారం జోధా సింగ్ మరియు జై సింగ్ ల స్వాధీనములో కాక మూడవ వ్యక్తుల స్వాధీనములో ఉన్నట్లుగా చూపబడుతున్న పత్తర్ కలాన్ గ్రామములోని 4 బిఘాలు మరియు 16 బిస్వాల విస్తీర్ణం కలిగిన భూమితో కూడా కలిపి, మొత్తానికి డిక్రీ చేసినారు.

రెండో ప్రతివాది అయిన కర్తార్ సింగ్ ఈ విషయాన్ని రెండో అప్పీల్ రూపములో హైకోర్టులో ముందుకు తీసుకువచ్చారు. పత్తర్ కలాన్‌లోని భూమి పూర్వీకులదని చెప్పడానికి ఏ విధమైన ఆధారాలు లేవనియు, నక్షా–కామి– బేషి మరియు ముంతఖిబ్ –అసామి–వార్ రికార్డుల రూపములో అదనపు సాక్ష్యాన్ని స్వీకరించడములో జిల్లా న్యాయమూర్తి యొక్క చర్య సమర్ధనీయము కాదనియు, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు అభిప్రాయపడినారు. అసలు (ఒరిజినల్) పత్రాల పై పైని పరిశీలన , పోహ్లో తన వాటాను వదులుకున్నారన్న విషయాన్ని గురించిన నమోదు , తరువాతి ప్రక్షిప్తం (దొంగ చేరుపు)

అయినదిగా నిరోధించలేని నిర్ధారణకు దారితీస్తున్నట్లుగా , వీరు (హై కోర్టు న్యాయమూర్తులు) ఎత్తి చూపినారు. పత్తర్ కలాన్‌లో ఉన్న ఆస్తి మొత్తం కూడా పూర్వీకము కాదనియు , మరియు 1920 చట్టం IIలోని సెక్షన్ 7 ప్రకారం, సాంప్రదాయానికి విరుద్ధమన్న కారణంతో , పూర్వీకము కానీ ఈ స్థిరాస్తి పరాయీకరణకు ఏ వ్యక్తి కూడా వ్యతిరేకించలే దని వీరు నిర్ధారణకు వచ్చినారు. ఈ నిర్ధారణ వలన ఈ కేసులో నిర్ణయించడానికి ఏ ప్రశ్నలు తలెత్తలేదు. ఏది ఏమైనా కౌన్సిల్‌లో – హిజ్ మెజెస్టి – ముందు అప్పీల్ దాఖలు చేసుకోవడానికి , అనుమతి ఇవ్వడం జరిగినది మరియు ఈ క్రమములో ఈ అప్పీలు మా ముందుకు వచ్చినది.

అదనపు సాక్ష్యాలను అనుమతించడం విషయంలో జిల్లా న్యాయమూర్తి వినియోగించిన విచక్షణాధికారంలో హై కోర్టు జోక్యం చేసుకోవడానికి వీలు లేదనియు , ఒకవేళ వాస్తవాలను గురించి పొరపాటు నిర్ధారణలు జరిగినట్లుగా భావించినప్పటికీ , సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 100లో చెప్పబడిన ప్రత్యేక కారణాలు తప్ప ఇంక వేనిని అనుమతించకూడదు కాబట్టి , దానిని తుది ముగింపుగా తీసుకొనవల్సివుంటుదనియు, అప్పీలుదారుడి యొక్క న్యాయవాది , తన వాదనను చాలా గట్టిగా వినిపించినారు. కానీ ఈ వాదనలో అంతర్లీనముగా ఒక తప్పు అభిప్రాయం ఉన్నది. అప్పీలులో అదనపు సాక్ష్యాలను స్వీకరించడానికి మరియు అంగీకరించడానికి గల విచక్షణ అనేది సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని ఆర్డర్ (O). XLI లోని 27 లో పేర్కొన్న పారామితులచే పరిమితం చేయబడిన విధంగా న్యాయపరమైనది కానీ , ఏకపక్షమైనది కాకూడదు మరియు అటువంటి సాక్ష్యాన్ని స్వీకరించడాన్ని ప్రభావితం చేసే సూత్రాలకు విరుద్ధంగా ఏదైనా సాక్ష్యం అంగీకరించబడితే , అది విచక్షణాధికారం యొక్క సక్రమ వినియోగం అవ్వదు మరియు ఆ విధంగా రికార్డు లో నికి తేబడిన సాక్ష్యాన్ని , అది లేనట్లుగానే భావించి, విస్మరించవలసి ఉంటుంది.

ఆర్డర్ O. XLI లోని . 27, సివిల్ ప్రొసీజర్ కోడ్ క్రింద అప్పిలేట్ కోర్టు కు , తన తీర్పు చెప్పడానికి, అదనపు సాక్ష్యం అవసరమై ఉండాలి. "సాక్ష్యాన్ని అది ఉన్న విధంగా పరిశీలించినప్పుడు దానిలో ఏదయినా వెలితి లేక లోపం కనిపించడం అనేది అదనపు సాక్ష్యాన్ని స్వీకరించడానికి చట్టబద్ధమైన సందర్భం అవుతుంది , కానీ కోర్టు వెలుపల తాజా సాక్ష్యం కనుగొనబడి దానిని (కేసులో) ప్రవేశ పెట్టడానికి దరఖాస్తు చేయబడినప్పుడు కాదు" అని **కేస్సోవోజీ వెర్సెస్ జి. ఐ. పి. రైల్వే (34.ఐ.ఏ.115)**

**కేసులో ప్రివి కౌన్సెల్ వారు అభిప్రాయపడినారు** మరియు వీరు ఈ అభిప్రాయాన్ని మరింత ధృడమైన పదాలతో తాము తరువాత చెప్పిన పార్సోటిమ్ v. లాల్ మోహన్ (58 IA 254) కేసులో దీనిని పునరుద్ఘాటించినారు. పరిగణన కోసం కోరబడుతున్న అదనపు సాక్ష్యాలను పరిగణించకుండానే , తన ముందు ఉన్న సాక్ష్యాల ఆధారంగానే అప్పిలేట్ కోర్టు తీర్పు వెలువరించగలుగుతున్నదా , అనేది(ఈ సంధర్భంగా) నిజమైన పరీక్ష అవుతుంది.

ప్రస్తుత కేసులో పూరింపబడవలసిన ఏదైనా వెలితి లేక అంతరాయం ఉన్నదని కానీ , తాము తీర్పు చెప్పడానికి ఏదైనా లుప్తాన్ని పూరించవలసిన అవసరం ఉన్నదని కానీ, అప్పిలేట్ కోర్టు భావించినట్లుగా చెప్పడానికి ఏమీ లేదు. మరో విధముగా చెప్పాలి అంటే , తన ముందు మొదటి సారిగా ఉంచడానికి ప్రతిపాదించబడిన హక్కుల రిజిస్టర్ యొక్క నకలులు లేకుండా , తాను ఒక నిర్ణయానికి రాలేకపోయినట్లుగా, జిల్లా న్యాయమూర్తి భావించినట్లు , ఎక్కడా కనిపించడం లేదు మరియు చెప్పబడలేదు. అంతేకాక కమి – బెషి మరియు ముంతఖిబ్ అసామి–వార్ యొక్క ధ్రువపరచబడిన నకలులను స్వీకరించడానికి, అప్పీల్ ను వినడానికి ముందే జిల్లా న్యాయమూర్తి నిర్ణయించుకున్నారు. తేదీ 17.03.1942న నే అదనపు సాక్ష్యాలను దాఖలు చేసుకోవడానికి వాదిని అనుమతిస్తూ , ఉత్తరువు జారీ చేయబడింది. తేదీ 24.04.1942 న అప్పీల్ ను వినడం జరిగినది. అందువలన నిర్ణయానికి రావడానికి అప్పటికి ఉన్న సాక్ష్యంలో ఏదైనా లోపం ఉన్నదా మరియు తీర్పు చెప్పడానికి దానిని పూరించవల్సిన అవసరం ఉన్నదా , అని చూడడానికి రికార్డులో ఉన్న సాక్ష్యాల పరిశీలన జరిగి ఉండలేదు. ఈ పరిస్థితులలో ఆర్డర్ O. XLI క్రింద సాక్ష్యాలను అనుమతించడములో , జిల్లా న్యాయమూర్తి యొక్క అభిప్రాయము సమర్ధనీయము కాదని, గౌరవ హై కోర్టు న్యాయమూర్తులు సరిగానే అభిప్రాయపడినారు.

ఒకవేళ అదనపు సాక్ష్యాలను స్వీకరించడం సరియైనదే అని భావించిన ప్పటికీ , అప్పీలుదారుడు ఆధారం ఉంచిన సెటిల్మెంట్ రిజిస్టర్ లోని నమోదుల యొక్క స్వా భావిక దౌర్బాల్యాలను అవి నకిలీవీ అని చూపడానికి సమర్ధనీయంగా చేయబడిన విమర్శలను, పరిగణనలోకి తీసుకోవడంలో జిల్లా న్యాయమూర్తి విఫలమైనారు. అతడు , ఆ నమోదులను నిజమైనవిగా తీసుకున్నారు. ఆ రికార్డులు సరియైన వారి ఆధీనములో ఇంత కాలము ఉన్నదన్న విషయము మీద మాత్రమే ఆధారపడి , జిల్లా న్యాయమూర్తి ఈ నమోదులు, నిజమైనవ నియు మరియు నకిలీవిగా అనిపించడము లేదని యు చెప్పడం జరిగింది. ఈ బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యకు విరుద్ధముగా , ఈ క్రింద చెప్పబడిన గౌరవ హై కోర్టు యొక్క అభిప్రాయాలను ఉటంకించవల్సి ఉంటుంది:

"              అసలు (ఒరిజినల్) పత్రాల  యొక్క పై పై పరిశీలన కూడా , ఈ నమోదు తరువాతి ప్రక్షిప్తము (దొంగ చేరుపు) అన్న నిరో  ధించలేని  నిర్ధారణకు దారి తీస్తున్నది.  నక్షా కమి        బెషి లోని    పంక్తి లో , అప్పటికే ఒక వ్యాఖ్య ఉన్నది మరియు ఆధారం ఉంచబడిన వ్యాఖ్య చాలా ఇబ్బందికరంగా చొప్పించబడియున్నది మరియు ఇది ఇతర కలంతోనూ మరియు ఇంకొక సిరాతోనూ వ్రాయబడి ఉన్నది. దీనిని స్పష్టంగా చదవడానికి కూడా వీలు   కావడం లేదు.    అంతే కాకుండా మరో రెండు మూడు ఇతర చోట్ల  జోధా  మరియు జై సింగ్ ల పేర్లు కనిపించినప్పటి   కీ,  అక్కడ ఇలాంటి వ్యాఖ్య లేదు.  ముంతఖిబ్ అసామి–వార్ లోని శరాః లగాన్ పంక్తి లో దీనికి సరిపోలిన వ్యాఖ్య ఉన్నప్పటికీ            ,  అది తహశీల్ కార్యాలయములో ఉంచబడిన నకలులో అసంబద్ధంగా ఉండడము  మరియు అలాంటి వ్యాఖ్య     , సాదర్ కార్యాలయములో భద్రపరచబడిన నకలులో లేదన్న విషయమూ      , గమనించవల్సి ఉంటుంది.  ఈ నమోదులను గుర్తించిన విధానము కూడా వాని వాస్తవికతపై అనుమానాలను రేకెతిస్తున్నది.

వాస్తవాలను గురించిన నిర్దేశన ఎంత తప్పుగా ఉన్నప్పటి              కీ,  రెండవ అప్పీల్ లో అది సవాలు చేయబడకూడదన్న  విషయంలో సందేహం లేదు   , కానీ వాని వాస్తవికత గురించి తీవ్రమైన సందేహం రేకెత్తించే విధంగా, వాని నమోదుల విషయంగానే, స్వభావికము మరియు స్పష్టమైన లోపాలు కలిగి ఉండే అదనపు సాక్ష్యాల ఆధారంగా ఇచ్చిన నిర్ధారణలను     ,  నిశ్చయాత్మక  నిర్ధారణగా, రెండవ అప్పీల్ లో అంగీకరించలేము.

ఈ అదనపు సాక్ష్యాన్ని పరిగణన నుంచి తొలగిస్తే              , వాది(కేసు) నిలబడడానికి ఆచరణలో ఏ విధమైన ఆధారం లేదు.  వంశ పూర్వీకుడైన సెహజ్ సింగ్         , మోజార్ పత్తార్ కలాన్ లోని ఆస్తి      ని అనుభవించినట్లుగా ఏ ఆధారము లేదు  మరియు  అతని మూడవ కుమారుడైన పోహ్లో గురించి ఏమియు చెప్పబడి ఉండలేదు కేవలం అతని ఇద్దరు కుమారుల పేరున మాత్రమే ఈ  ఆస్తి నమోదై ఉన్నది.   నిజానికి వంశవృక్షము, హామీర అనే పేరుగల నాలుగవ కుమారుడు  కూడా  ఉన్నట్లుగా చూపుతున్నది. ఒకవేళ ఈ ఆస్తి రిజిస్టర్ లలో అందరి కుమారుల పేరున సమాన భాగాలుగా నమోదై ఉండి ఉంటే              , వాది ఆరోపిస్తున్నట్లుగా, ఈ   ఆస్తి పూర్వీకము  అని,  దుర్బలమైనదే అయినా ,   ఒక పురోభావనకు , అవకాశం ఉండి ఉండేది.  వంశ పూర్వీకు  నికి  ఈ ఆస్తి పై   యజమాన్యం కలిగి ఉన్నదనియు  , అతని నుండి అతని కుమారులు వారసత్వం రీత్యా దీనిని  సమానమైన భాగాలలో పొందినారనియు, చూపడానికి ఏ ఆధారము లేదు.

పూర్వీకము కానీ భూమిగా ఒప్పుకొనబడిన , కద్దువాల్‌లోని ఆస్తి మరియు ఇద్దరు కుమారులైన జోధ్ సింగ్ మరియు జయ సింగ్ స్వాధీనములో లేనట్టి ఖాస్రాలో ఉన్న 4 బిఘాలు మరియు 16 బిస్వాలు నిడివిగల నెం. 2408 కలిగిన భూమి వీటన్నింటినీ గురించి కూడా, దావాను డిక్రీ చేయడమనేది , జిల్లా న్యాయమూర్తి ఖచ్చితముగా చేసిన పొరపాటే. కక్షిదారులు సాంప్రదాయ చట్టంచే పాలించబడేటప్పుడు , భూ యజమాని, తన ఆస్తి పూర్వీకమైనదైనా లేక స్వార్జితమైనదైనా, దానిలో ఏ భాగాన్ని గురించి కూడా , వీలునామా వ్రాయడానికి (ఆ చట్టం )అంగీకరించదనడములో కూడా, అతడు (జిల్లా న్యాయమూర్తి) అదే విధముగా పొరబడినారు. “ ఇది క్రింద చెప్పబడిన పంజాబ్ చట్టము– II / 1920 లోని 7వ సెక్షన్ కు విరుద్ధముగా ఉన్నది.

“ పంజాబ్ న్యాయ చట్టము 1972 లోని 5వ సెక్షన్ లో ఇందుకు విరుద్ధముగా ఏమి చెప్పియున్నప్పటికీ , సంప్రదాయానికి వ్యతిరేకముగా ఉన్నదన్న కారణముతో, ఏ వ్యక్తి కూడా పూర్వీకము కాని స్థిరాస్థి యొక్క పరాయీకరణను కానీ, ఆ ఆస్తి కి వారసుని యొక్క నియామకాన్ని కానీ, వ్యతిరేకించకూడదు”.

విఫలము కానీ ఏ ఇతర అంశాలు కూడా ఈ అప్పీల్ లో తలెత్తలేదు. ఈ అప్పీలు అన్ని కోర్టుల ఖర్చులతో కొట్టివేయడమైనది.

అప్పీల్ కొట్టివేయబడింది.

అప్పీలుదారు ఏజెంట్: గణపత్ రాయ్.

ప్రతివాదులకు ఏజెంట్: ఎస్పీ వర్మ.